క్లుప్తంగా

సేవలకు సత్కారం



ప్రోత్సాహాన్ని అందిస్తున్న దృశ్యం

డోన్ టౌన్: విధుల్లో ఉత్తమ సేవలు అందించిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, మెకానిక్, సిబ్బందిని స్థానిక డిపో ఆవరణలో సోమవారం మేనేజర్ శశిభూషణ్ ఘనంగా సత్కరించారు. అధిక మైలేజ్ సాధించిన డ్రైవర్ దేవేంద్రుడు, ఎస్ఎం బాషా, బీటీ రెడ్డిలను, అధిక ఆదాయం తీసుకు వచ్చిన కండక్టర్లు శాంతి, అపర్ణలక్ష్మి, ప్రమీలమ్మ, మెకానిక్ విభాగంలో వెంకటదాసు, పెయిటింగ్ వర్క్‌లో నాగేంద్ర, కోచ్ బిల్డర్ శేఖర్ తదితరులను శాలువా, పూల మాలలతో సన్మానించి నగదు ప్రోత్సాహాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంఎఫ్ పుల్లయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్–2 ఎస్‌జె.మోజేష్‌తో పాటు సూపర్‌వైజర్లు, కార్మికులు, యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగాసనాలతో మానసిక ప్రశాంతత



ర్యాలీని ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ రాజేష్

డోన్: యోగాసనాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. ఈనెల 18న పట్టణంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతాయోగాసన సంఘం యోగాసనాల అభ్యాసం పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సోమవారం పట్టణంలో చేపట్టిన ర్యాలీని రాజేష్ ప్రారంభించారు. శ్రీసుధ స్కూల్ నుంచి పాతబస్టాండ్, రైల్వేగేట్, పాతపేట, జెడ్పీ బాలికల హైస్కూల్ మీదుగా ర్యాలీ సాగింది. గీతాయోగాసన సభ్యులు ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యం, మనసుకు ధ్యానమే ప్రాణం, యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి అనే ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో గీతా యోగాసన సంఘం గురూజీ రాంపుల్లయ్య, అధ్యక్షులు సప్తశైల తిమ్మయ్య, కార్యదర్శి గోంట్ల శేషఫణిలతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

బేతంచెర్ల: మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గంగుల నాగరాజు అన్నారు. గతంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న షమీలను గత నెల 24న సస్పెండ్ చేశారు. ఆమె స్థానంలో ప్రిన్సిపాల్‌గా గంగుల నాగరాజు అందరి ఆమోదంతో నియమించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ రాముడు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీసీ చైతన్య సభను విజయవంతం చేయండి

డోన్ టౌన్: ఈనెల 16న ఆదోని పట్టణంలో జరగనున్న బీసీ చైతన్య సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమలోని రాజకీయ ప్రాంతీయ పార్టీల పాలనలో వివక్షలకు గురైనటువంటి బీసీ సామాజిక వర్గాన్ని చైతన్య పరిచేందుకు చైతన్య సభను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో మోర్చా జిల్లా కార్యదర్శి నాగార్జున, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్, ఓబీసీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

- ఎస్ఎస్‌ఏ డీఈ ఈశ్వరయ్య



పనులను పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ డీఈ ఈశ్వరయ్య

అవుకు: నాడు నేడు పనులను త్వరగా పూర్తిచేయాలని సర్వశిక్ష అభియాన్ డీఈ ఈశ్వరయ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఉప్పలపాడు, కునుకుంట్ల, రామాపురంలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు ఖర్చు పెడుతోందని, నాణ్యతతో పనులు చేశాలా పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎస్ఎస్ఏ ఏఈ చిన్న మదార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు దుర్గా, ప్రదీప్, సీఆర్‌పీ బాషా ఉన్నారు.

ఆర్‌బీకేలు .. రైతన్నల నేస్తాలు

- సొంత గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు లభ్యం
- విత్తన పంపిణీ మొదలు, పంట విక్రయం వరకు రైతన్నలకు బాసటగా నిలుస్తున్న రైతుభరోసా కేంద్రాలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



సబ్సిడీపై రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన(ఫైల్)



రైతులకు ఆర్‌బికే ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం (ఫైల్)

డోన్:వ్యవసాయరంగంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చింది. గ్రామ స్వరాజ్యాన్ని రైతు ముంగిటకు తెచ్చి దళారుల ప్రమేయం లేకుండా పలు పథకాల ప్రయోజనాలను నేరుగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది.

గతానికీ.. నేటికీ తేడా..

డోన్ నియోజకవర్గంలో నాడు మండల కేంద్రాలకు రోజుల తరబడి ఎరువులు, విత్తనాల కోసం రైతులు తిరిగేవారు. వ్యవసాయ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేసేవారు. ఇది ఎంతో వ్యయప్రయాసాలతో కూడుకున్నదని భావించి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు సబ్సిడీపై రైతులకు అందజేయడం జరుగుతోంది. రైతులకు కావాల్సిన పనిముట్లు, యంత్రాలు అన్ని రైతుల ముంగిటకే ప్రభుత్వం తీసుకువచ్చింది. వ్యవసాయ, ఉద్యాన, వన, పశు సంవర్ధక శాఖ, రసాయన రహిత సేద్యం, పంట బీమా నమోదు కూడా ఆర్‌బీకేల ద్వారానే చేస్తుండటంతో రైతులకు ప్రస్తుతం అన్ని బాధలు తప్పాయి.

విత్తు నుంచి కొనుగోలు దాకా..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్‌బీకేలను ఏర్పాటుచేయడం, వాటిద్వారా మట్టిన మూనాలను సేకరించి, భూసార పరీక్షలు నిర్వహించడం జరుగుతోంది. విత్తనం విత్తుకునే దగ్గర నుంచి అధిక దిగుబడికి సలహాలు, సూచనలు ఇవ్వడం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయడం అన్నీ ఆర్‌బీకేల ద్వారానే జరుగుతుండటం విశేషం.

నియోజకవర్గంలో ఆర్‌బీకేల ద్వారా అందిస్తున్న సేవలు

మొత్తం ఆర్‌బీకేలు	: 62	కిసాన్ క్రెడిట్ కార్డుల సంఖ్య	: 263
మల్టీ ఫంక్షనల్ కియోస్క్‌లు	: 42	యంత్ర సేవా ట్రాక్టర్ల పంపిణీ సంఖ్య	: 120
నియోజకవర్గంలోపొలంవిస్తీర్ణం(ఎకరాల్లో)	: 2,75,711	రైతుభరోసా పీఎం కిసాన్ పంపిణీ చేసిన మొత్తం	: రూ.38.31 కోట్లు
ఆర్‌బీకేల ద్వారా సేవలు పొందుతున్న రైతులు	: 97,096	పొలంబడి కార్యక్రమాల సంఖ్య ఏడాదిలో	: 96
పంపిణీ చేసిన ఎరువులు	: 1805 టన్నులు	రైతుభరోసా మాసపత్రికలు	: 1,860
విత్తనాలు	: 9226 క్వింటాలు	ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతుల సంఖ్య	: 396
రైతుల గ్రూపుల సంఖ్య	: 120	వీరికి అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ	:రూ.37.28 లక్షలు

నరకం నుంచి విముక్తి..



ప్రతి రైతు గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లి రోజుల తరబడి, గంటల తరబడి వేచివుండే పరిస్థితికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్వస్తి పలికింది. ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు, సబ్సిడీపై పొందలేక పోయిన రోజులు ఉన్నాయి. రైతులకు నరకం నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుభరోసా కేంద్రాల ఏర్పాటు వల్ల విముక్తి కల్పించారు.

– గిరిధర్‌రెడ్డి, కోట్రాయి గ్రామ రైతు

దళారుల బెడద తప్పింది



ఆర్‌బీకేల ద్వారా రైతుకు, ప్రభుత్వానికి దళారుల బెడద తప్పింది. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, పనిముట్లు కొనుగోలు కోసం ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించే బాధ తప్పినందుకు రైతాంగం సంతోషంగా ఉంది. ఆర్‌బీకేలు ఏర్పాటుచేసిన ఏపీ ప్రభుత్వం దేశానికి గర్వకారణంగా నిలిచింది.

– బోయ గంగప్ప, మల్లెంపల్లె గ్రామ సర్పంచ్

రైతులకు అన్నివిధాలా మేలు



ఆర్‌బీకే సిబ్బంది ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లో చేపట్టే ఈక్రాప్ బుకింగ్ రైతాంగానికి ఎంతో మేలు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు బీమా కింద నష్టపరిహారం ఇస్తున్నారు. ఆర్‌బీకేలు ఏర్పాటుచేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రైతాంగం ఆజన్మాంతం ఋణపడి ఉంటుంది.

– చంద్రశేఖర్, వెంకటనాయునిపల్లె గ్రామ రైతు

సేవలు విస్తృతం చేస్తాం



ఆర్‌బీకేల ద్వారా రైతాంగానికి విస్తృత సేవలు అందించే అవకాశం ఏర్పడింది. ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య శాఖకు సంబంధించిన అనేక సేవలు గ్రామీణ స్థాయిలోనే రైతులకు అందుతున్నాయి. మార్కెట్ ధరల కంటే అన్నిరకాల రైతుకు ఉపయోగపడే వస్తువులు తక్కువ ధరకే ఆర్‌బీకేల ద్వారా లభిస్తాయి.

– అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏడీఏ, డోన్

బాధ్యతల స్వీకరణ

సంజామల:ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఆర్ఎస్ శివ జ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఆమెను సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ప్రభుత్వం బదిలీ చేసింది.అలాగే ఎంఈఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించింది.ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఉన్న డీఎస్ నాయక్ కర్నూలుకు బదిలీ అయ్యారు.

- సంజామల మండల విస్తరణ అధికారి (పంచాయతీరాజ్)గా పాపారాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మల్లేశ్వరప్ప పదోన్నతిపై వెల్దుర్తి ఎంపీడీఓగా వెళ్లగా.. ఆయన స్థానంలో ఆళ్లగడ్డలో పనిచేస్తున్న పాపారాయుడిని ప్రభుత్వం ఇక్కడికి బది లీ చేసింది.
- **కోవెలకుంట్ల:** ఇన్‌చార్జ్ ఎంఈఓగా యశోద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాణ్యం ప్రభు త్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యశోదకు ప్రధానోపాధ్యారాలిగా ప్రభు త్వం పదోన్నతి కల్పించి కోవెలకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ చేసింది. అలాగే ఎంఈఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు కూడా అప్పగించింది. కాగా కోవెలకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం తిమ్మారెడ్డి జూపాడుబంగ్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు.
- **అవుకు:** మండల వ్యవసాయ అధికారిగా అబ్దుల్ హక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రసాద్‌రావు నంద్యాల టౌన్‌కు, గోస్పాడులో పనిచేస్తున్న ప్రసాద్‌రావును ఇక్కడికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నిత్య దీపారాధనకు విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

డోన్‌టౌన్: స్థానిక అమ్మవారిశాలలో వెలసిన కన్యా కాపరమేశ్వరి అమ్మవారికి నిత్య దీపారాధన కోసం దాతలు రూ.10వేల నగదును అందించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్, కోశాధికారి జొన్నలగడ్డ శ్రీనివాసులు తెలిపారు. అమెరికాలో ఉంటున్న జొన్నలగడ్డ ప్రవీణ్ తరపున ఆయన తల్లి శారదమ్మ సో మవారం హరికిషన్‌ను కలిసి విరాళం అందజేశారు.

యాగంటి ఉమామహేశ్వరులకు పల్లకీ సేవ



విగ్రహాలకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న దృశ్యం

బనగానపల్లెరూరల్: మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతులకు పల్లకీ సేవ కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో ఉదయం శివపార్వతులకు అభిషేకం, అర్చన తదితర పూజలు జరిగాయి. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పల్లకీలో కొలువుంచి పల్లకీ సేవా నిర్వహించారు. కార్యక్రమంలో పాతపాడు గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఓ రామపక్కీర ఏర్పాటు చేసిన రాము హార్ట్ అండ్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ క్లినిక్‌ను సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.

– బనగానపల్లె

ప్రయాణికులకు ఉక్కపోత

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు శాపంగా మారింది. రూ. 53 లక్షలతో రెండు నెలల క్రితం ఆర్టీసీ బస్టాండ్‌ను అన్ని హంగులతో పునర్నిర్మించారు. బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. వేసవి కాలం కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంది. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం బస్టాండ్‌లో వేచి ఉండాల్సి వస్తోంది. ఫ్యాన్ స్విచ్‌లు డీఎం కార్యాలయ ఆవరణలో ఉన్నాయి. కార్యాలయ సిబ్బంది ఫ్యాన్లు వేయకపోవడంతో ప్రయాణికులు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. బస్టాండ్‌లో గంటల తరబడి ఫ్యాన్లు తిరగకపోవడంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్టాండ్‌లో తిరగని ఫ్యాన్లు

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

డోన్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం 4వ సచివాలయం పరిధిలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అరా తీశారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి, సంక్షేమ క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. అన్ని వర్గాలకు పథకాలు చేరవేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ కోట్రికె హరికిషన్, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టు ప్రసాద్, కౌన్సిలర్లు కురుకుంద హరి, కటిక వేణు, ఆర్ట్ రమణ, ధారా హరినాథ్‌రెడ్డి,వెంకట్రాముడు,మల్లికార్జునరెడ్డి, మంత్రి పీఏ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం

నంద్యాల(సిటీ): చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి 'ప్రపంచ బాల కార్మిక నిర్మూలన వ్యతిరేక అవగాహన ర్యాలీని' ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, సంక్షేమశాఖ డీడీ చింతామణి, డ్వామా పీడీ రామచంద్ర రెడ్డి, ఎంఈఓ బ్రహ్మం నాయక్, కార్మిక శాఖ సహాయ కమిషనర్ బషీరున్నిసా బేగంపాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ శామూన్, ఏఎస్పీ వెంకటరాముడు

కుష్టు వ్యాధిని గుర్తిద్దాం

నంద్యాలటౌన్: కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ సూచించారు. సోమవారం కరపత్రాలు, పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు కుష్టు వ్యాధిని గుర్తింపు జరుగుతందని తెలిపారు.

బడి గంటలు మోగిన వేళ!

- పాఠశాలలు పునఃప్రారంభం
- విద్యార్థుల మోములో సంబరం

వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలు సోమవారం తెరుచుకున్నాయి. ఆయా పాఠశాలల ముందు టెంకాయ మట్టలతో అలంకరించారు. జగనన్న విద్యాకానుక పంపిణీకి వచ్చిన అతిథులను కరతాల ధ్వనులతో స్వాగతం పలికారు. మొదటి రోజు పాఠశాలలకు రావడం, జగనన్న విద్యాకానుక కిట్లను తల్లితండ్రుల సమక్షంలో అందుకోవడంతో విద్యార్థుల సంతోషం వ్యక్తం చేశారు.

బేతంచెర్ల: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, డోన్ డిప్యూటీ డీఈఓ సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో జెడ్పీ హైస్కూల్లో ఎంఈఓ సోమశేఖర్, హెచ్ఎం అబ్రహం ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజే పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్, స్కూల్‌డ్రస్, బూట్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వైస్ ఎంపీపీ రంగస్వామి పాల్గొన్నారు.

పండుగలా కిట్ల పంపిణీ

డోన్ టౌన్: పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం జగనన్న విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. పాతపేట, కొత్తపేట, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, రైల్వే కాలనీ, నెహ్రూనగర్, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలయోగి గురుకులంతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మండల విద్యాధికారి ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. సౌకర్యాలను ఉపయోగించుకుని బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

ప్రతి విద్యార్థికీ జేవీకే కిట్లు


ప్యాపిలి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక కిట్లను ప్రభుత్వం అందజేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో జగనన్న విద్యాకాను కిట్లను ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారు పంపిణీ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

బనగానపల్లె రూరల్: స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓ స్వరూప, హెచ్ఎం బాలగంగధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థినులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన అందుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.

కిట్ల పంపిణీ

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. పాఠశాలలు తెరిచిన రోజే విద్యా కానుక అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఇన్‌చార్జ్ ఎంఈఓ యశోద ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్, యూనిఫాం, టెక్ట్స్ పుస్తకాలు, తదితర విద్యాసామగ్రితో కూడిన కిట్లను అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



టెంకాయ మట్టలతో అలంకరించిన బేతంచెర్ల శేషారెడ్డి ఉన్నత పాఠశాల



బనగానపల్లె బాలికల పాఠశాలలో విద్యార్థినులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ స్వరూప



ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలలో జేవీకే కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు



బేతంచెర్ల జగనన్న విద్యాకానుకను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, డోన్ డిప్యూటీ డీఈఓ



డోన్‌లో పాతపేట హైస్కూల్లో కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం



కోవెలకుంట్లలో విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ యశోద

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు కానుక



అవుకు బాలికల పాఠశాలలో విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

అవుకు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక పేద విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు కానుకలాంటిదని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు ఎంఈఓ శ్రీధర్‌రావుతో కలిసి ఎంపీపీ విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సదుపాయాలను ఉపయోగించుకుని బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు నాగార్జున రెడ్డి, శింగయ్య పాల్గొన్నారు.

- కొలిమిగుండ్ల మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంఈఓ జిలానీబాషా విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు.

సంజామల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంఈఓ శివజ్యోతి పంపిణీ చేశారు.



సంజామలలో విద్యా కానుకలను పంపిణీ చేస్తున్న గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంఈఓ శివ జ్యోతి